# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 02-03-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1.** **ఎన్నికల హామీల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**

**2.** **ఇసుకతో పాటు ఖనిజాల అక్రమ తవ్వకాలు, సరఫరాను నిరోధించాలని తెలంగాణా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు.**

**3.** **రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ రెండు నాటికి డపింగ్ యార్డ్ లలో కూడా చెత్తలేకుండా తొలగించేందుకు సాంకేతిక చర్యలు చేపడుతోన్నట్లు ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు.**

**4.** **శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.**

**5.** **ఆంధ్రప్రదేశ్ పర్యాటకంపై అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులను సాధిస్తామని పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.**

==========================

ఎన్నికల హామీల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చిత్తూరుజిల్లా గంగాధరనెల్లూరు మండలం రామానాయుడుపల్లిలోని లబ్దిదారులకు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను నిన్న ఆయన పంపిణీ చేశారు. అలాగే రామానాయుడుపల్లిలో అభివృద్ధికి పదిసూత్రాల స్టాల్స్ ను ప్రారంభించారు. పిఎం విశ్వకర్మయోజన కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షరూపాయల చెప్పున నాలుగులక్షల రూపాయలను ముఖ్యమంత్రి అందజేశారు. అనంతరం జరిగిన ప్రజావేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్క వ్యక్తికి ఆర్థిక స్వావలంబన రావాలని.. పేదల్లో చైతన్యం తీసుకువచ్చి చేయూతనివ్వడానికే పనిచేస్తున్నానని వివరిస్తూ..

.....వాయిస్.... 31 సెకన్లు...

--------------------------

సరైన ధరలకు ఇసుకను సరఫరా చేస్తే వినియోగదారులు అక్రమ రవాణాపై ఆధారపడరని తెలంగాణా ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఖనిజాభివృద్ధి సంస్థ అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో గనుల శాఖపై ముఖ్యమంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా

మాట్లాడుతూ నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇసుకతో పాటు ఖనిజాల అక్రమ తవ్వకాలు, సరఫరాను నిరోధించాలని మైనింగ్‌శాఖల అధికారులకు స్పష్టం చేశారు.. ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరను సరఫరాపై పలు సూచనలు చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

---------------------------

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ -ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సొరంగం వద్ద జరుగుతున్న సహాయక చర్యలను ఆయన నిన్న పరిశీలించారు. అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ, త్వరలో గల్లంతైన వారి ఆచూకీ త్వరలో లభించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. సొరంగంలో మనుషులు ఉన్నట్లు ఆనవాళ్లు కన్పించిన చోట తవ్వకాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. మొత్తం 11 విభాగాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని మంత్రి పేర్కొంటూ..

వాయిస్ ..35 సెకన్లు

---------------------------

దేశవ్యాప్తంగా రంజాన్ మాసం ఈరోజు నుంచి ప్రారంభమయినట్లు ఇస్లాం పెద్దలు ప్రకటించారు. హైదరాబాద్‌లోని మక్కా మసీదుతో పాటు లాడ్‌బజార్ సమీప మహబూబ్‌చౌక్ మసీదులను రంజాన్ మాసం సందర్భంగా శోభాయమానంగా అలంకరించారు. నిన్న రాత్రి 7 గంటల 30 నిమిషాలకు నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం ప్రారంభమయినట్లు ప్రకటించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరవతిలో హైకోర్టు, అసెంబ్లీ శాశ్వత భవనాల నిర్మాణాలకు రాజధాని అభివృద్ధి ప్రాధికార సంస్థ-సిఆర్‌డిఏ టెండర్లు ఆహ్వానించింది. 768 కోట్ల రూపాయల అంచనాతో శాసనసభ, 1,048 కోట్ల రూపాయల అంచనాతో హైకోర్టు భవనాలు నిర్మించేందుకు ఏజెన్సీల నుంచి నిన్న బిడ్లు పిలిచారు. ఈ నెల 17న మధ్యాహ్నం 3 గంటల వరకు టెండర్ల దాఖలుకు గడువు కాగా అదే రోజు సాయంత్రం 4 గంటలకు సాంకేతిక బిడ్ లను అనంతరం ఫైనాన్షియల్ బిడ్లను తెరిచి, అర్హతలను పరిశీలించి.. ఏజెన్సీలను ఖరారు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

---------------------------

రాష్ట్ర వ్యాప్తంగా ఆక్టోబర్ రెండు నాటికి డపింగ్ యార్డ్ లలో చెత్త తొలగించే సాంకేతిక చర్యలు చేపడుతోన్నట్లు ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. నెల్లూరులో నిన్న ఆయన పింఛను పంపిణీతో సహా పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో రంజాన్ సందర్భాన్ని పురస్కరించుకొని పారిశుధ్యం విషయంలో సూచనలు చేస్తూ అధికారులతో సమీక్షించారు. రాష్ట్రం వ్యాప్తంగా 80 లక్షటన్నులు పైచిలుకు చెత్త పేరుకు పోయిందని, ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తోన్న ఈ పరిస్థిని తొలగించేందుకు

ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ ఈమేరకు ప్రాధాన్యతను కల్పించినట్లు ఆయన వివరిస్తూ..

...వాయిస్..23 సెకన్లు

---

అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం అనంతపురంలో వెలసిన గంగమ్మ తల్లి జాతర వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. జాతరలో భాగంగా మంత్రి నిన్న అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారని తెలియజేస్తూ...

..వాయిస్..30 సెకన్లు...

---

ఆంధ్రప్రదేశ్ పర్యాటకంపై అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. జర్మనీ రాజధాని బెర్లిన్‌లో ఈ నెల 4 నుంచి జరిగే ఇంటర్నేషనల్ టూరిజం బోర్సేలో పాల్గొని 30 మంది పెట్టుబడిదారులతో సమావేశం కనున్నాం అన్నారు. రాజామహేంద్రవరంలో నిన్న ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ విశాఖలో జరిగిన సదస్సులో ఎనిమిది మంది పెట్టుబడిదారులు అవగాహనా ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల సముద్ర తీరం, ఎకో, వెల్‌నెస్, బౌద్ధ సంస్కృతి, విశాఖ, అమరావతి ప్రాంతాల విశిష్టతను అంతర్జాతీయ వేదికపై తెలియజేస్తామన్నారు.

---

మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత సాధారణం కంటే అధికంగా ఉంటుందని.. తీవ్ర వడగాలులు ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఏప్రిల్, మే నెల వచ్చేసరికి 44 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వెల్లడించింది. ప్రధానంగా దక్షిణ, మధ్య తెలంగాణతో పాటు, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని పేర్కొంది.

---

వచ్చే వేసవిలో కర్నూలు నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖా మంత్రి టి.జి. భరత్ అధికారులను ఆదేశించారు. కర్నూలు నగరంలోని స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో నిన్న నగరపాలక సంస్థ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రగతి ప్రణాళికలను రూపొందించాలని అధికారులను మంత్రి టీజీ భారత్ ఆదేశించారు.

---

వాతావరణ మార్పుల వల్ల ఆంధ్రప్రదేశ్‌లో రానున్న 10, 15 రోజుల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో త్రాగునీరు సరఫరా విధానంలో ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులతో వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం నిర్వహణా, తదితర అంశాలపై నిన్న దృశ్యమాధ్యమ సమావేశం నిర్వహించారు.

====================